

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

శుక్రవారం 17 మే 2024 పేజీలు 8




# పచ్చదనం పరిచేలా..

నిజామాబాదు, మే 16: జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం సిద్ధమవుతోంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమై ఉంది. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా హరితహారం కింద జిల్లాలో పెద్ద మొత్తంలో మొక్కలను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. మొక్కలను విరివిగా పెంచి రాష్ట్రమంతటా పచ్చదనం నింపాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొమ్మిది విడతలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు. తాజాగా బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాగా.. గత ప్రభుత్వం తరహాలోనే హరితహారం కార్యక్రమాన్ని యధావిధిగా చేపట్టాలని ప్రభుత్వం భావించింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

దీంతో జిల్లాలోని నర్సరీల్లో మొక్కల పెంపకం చేపట్టారు. జూన్ చివరి లేదా జూలై మొదటి వారంలో వర్షాలు పడగానే గుంతలు తీసి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. అందు కోసం జిల్లాలో శాఖలు, మండలాల వారీగా నాటాల్సిన మొక్కల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు.

- జిల్లాలో 26.27 లక్షల మొక్కల పెంపకం లక్ష్యం
- నర్సరీల్లో సిద్ధంగా ఉన్న మొక్కలు
- వానలు పడగానే ప్రారంభించాలని యోచన
- శాఖల వారీగా లక్ష్యం ఖరారు

### పేరు మారేనా.. కొనసాగేనా..!

హరితహారం కార్యక్రమం పేరును ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తుందా? కొత్త పేరుతో కార్యక్రమాన్ని చేపడుతుందా? అన్న సందేహాలు అటు అధికారులు, ఇటు ప్రజల్లో ఏర్పడుతున్నాయి. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలన్న లక్ష్యంతో 2015 జూలై 3న అప్పటి సీఎం కేసీఆర్ 'తెలంగాణకు హరితహారం' అనే పేరుతో మొక్కలు పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి 2023 వరకు తొమ్మిది విడతలుగా ఈ కార్యక్రమం అమలు జరుగుతూ వస్తోంది. కాగా..ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో అదే పేరును కొనసాగిస్తారా, కొత్త పేరు పెడతారా అన్న ఆసక్తి నెలకొంది.

# దొడ్డు వడ్లకు బోనస్ ప్రకటించాలి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 16:** దొడ్డు వడ్లకు క్వింటకు రూ.500, ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని మేయర్ దండు నీతూ కిరణ్ ధ్వజమెత్తారు.అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి క్వింటాకు రూ 500 బొనస్ ఇస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. గురువారం నిజామాబాద్ నగరంలోనీ ధర్నా చౌక్ లో మాజీ సిఎం కేసీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు నిరసన చేపట్టామని మేయర్ నీతూ కిరణ్ పేర్కొన్నారు. మేయర్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికలకు ముందు వడ్లకు ప్రతి క్వింటాకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ముగిసిన తెల్లారి నుంచి కేవలం సన్న వడ్లకు మాత్రమే బొనస్ ఇస్తామని రైతులను మోసం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 90 శాతం రైతుల దొడ్డు వడ్లనే పండిస్తారు.ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇలా నిర్ణయించడం ఏంటనీ ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని అన్ని రకలుగా మోసం చేస్తున్నారని ఆయన ఆగ్రహించారు. బోనస్ ఇచ్చే వరకు రైతుల పక్షాన బీఆర్ ఎస్ పార్టీ కొట్లాడుతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.అలాగే అకాల వర్షానికి తడిచిన ప్రతి గింజా నీ కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మేయర్ డిమాండ్ చేశారు.నష్ట పోయిన రైతులకు అండగా నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఎద్దేడిచిన వ్యవసాయం,రైతు ఏడ్చిన రాజ్యం,మంచిది కాదని తెలిపారు.రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఉండదంటూ విమర్శించాడు. ఈ కార్యక్రమంలో జడ్ పి ఛైర్మెన్ దాదన్న గారి విట్ఠల్ రావు పార్టీ నగర అధ్యక్షులు సిర్పరాజు, మాజీ నుడా ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, బిసి సెల్ ప్రెసిడెంట్ గాండ్ల లింగం, యస్సి సెల్ అధ్యక్షులు నీలగిరి రాజు,మాజీ కార్పొరేట్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానాస్పస్థితిలో
# ఒకరి మృతి

**రెంజల్ ప్రజా జ్యోతి మే 16**

రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై ఈ. సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు కందకుర్తి గ్రామానికి చెందిన బోలేల్ల అనిల్ గిర్మాజీ (28) అనే వ్యక్తి మృతి పట్ల అనుమానం ఉందని మృతుని అమ్మమ్మ రంకెవర్ నాగు బాయి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుని యొక్క భూమి మూడెకరాల 20 గుంటలు కలదని, దానిని మృతుడి చెల్లెలు మరియు బావ మరియు మరో వ్యక్తి కలిసి చంపివేశారని అనుమానం వ్యక్తం చేసింది. కౌలుకు చేయడం జరుగుతు ందని, కౌలు డబ్బులు ఇవ్వాలని అడిగిన సమయంలోనే దాడి చేయడంతో మృతి చెంది ఉంటాడని అమ్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# మాక్లూర్ లో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 16**



మాక్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిదిలో మండల వైద్యాధికారి వెంకటేష్ అధ్వర్యంలో జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ గురువారం నిర్వహించారు. మండల వైద్యాధికారి వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యంగా దోమలు నీరు నిల్వ ఉన్నచోట గుడ్లు పెట్టి అభివృద్ది చెందుతా యి కనుక దోమలు పెరగకుండా నివారణ చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలని సూచించారు.దోమలు కుట్టకుండా దోమతెరలు వడాలన్నారు. జ్వరం వచ్చినప్పుడు రక్త పరీక్షలు చేసుకొని తగిన చికిత్స చేసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆనంద్ కుమార్, సూపర్వైజర్స్ సుధాకర్,దేవపాలెం, ఏఎన్ఎం లు,ఆశకర్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**రెంజల్ ప్రజా జ్యోతి మే 16 :**
జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆరోగ్య సిబ్బందితో డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో రాణి నిర్వహించి మాట్లాడుతూ.... దోమలు నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, దోమతెరలు వాడాలని, పరిసరాల పరిశుభ్రత ఉంచుకోవాలని ఫ్రైడే డ్రైడే పాటించాలని అన్నారు. డెంగ్యూ దోమ అత్యంత ప్రమాదకరమైనది ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సహిస్తాఫిర్దోస్, కీటక జనిత వ్యాధుల నియంత్రణ మండల



నోడల్ అధికారి రవీందర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి శ్రావణ్ కుమార్, సూపర్వైజర్ మాలాంబి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజంతో కలిసి డెంగ్యూని నియంత్రిద్దాం



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 16:**
జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖలోని జాతీయ కీటకం జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక నర్సపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా స్థాయి జాతీయ డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ గారు హాజరై ఈ రాలిని జండా ఊపి ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీలో డెంగ్యూ వ్యాధి నియంత్రణకు సంబంధించన నినాదాలతో వీధుల గుండా కొనసాగి వచ్చి మరల పట్టణ ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ వ్యాధి పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డాక్టర్ దుకారాం రాథోడ్ గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయస్థాయిలో కేంద్రం ఇచ్చిన నినాదం సమాజంతో కలిసి డెంగిని నియంత్రిద్దాం అని అన్నారు. మూడు దోమల ద్వారా ఐదు రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని అందులో మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా మెదడువాపు ,బోదకాలు అన్నారు. కానీ జిల్లాలో గత సంవత్సరం ఈ నెల వరకు నమోదైన కేసుల కంటే ఈ సంవత్సరం తక్కువగా నమోదయి కేవలం 115 డెంగి వ్యాధి కేసులు నమోదు అయినవని తెలిపారు. దీనికి కారణం పరిసరాల పరిశుభ్రత పాటించడం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే ను నిర్వహించడం, రక్తపూతల సేకరణ ఇలాంటి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ఆశాలు, ఏఎన్ఎంలు ,పర్యవేక్షక సిబ్బంది విస్తృతంగా నిర్వహించడం ద్వారానే సాధ్యమైంది అన్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా, చూసుకోవాలని వ్యక్తిగతగా కుటుంబ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెరలను వాడడం, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాల్లో నీటి నిలువని లేకుండా చూసుకోవడం ,ఒకసారి వాడ పడేసిన ప్లాస్టిక్ సంచులు, కప్పులు, టైర్లు, పాత బకెట్లు, తొట్లు, కొబ్బరి బొండాలు, లాంటి వాటిలో నీటి నిలువ లేకుండా శుభ్రపరుచుకోవడం వాటిని తొలగించడం నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ ,వినియోగించడం ఇలాంటివి చేయాలని, అదేవిధంగా సమాజ పరంగా తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోమురుగునీటి నిలవాలని లేకుండా చూసుకోవడం, తొలగించడం ,వ్యాధులు ప్రబలినప్పుడు స్థానిక ఆశ, ఆరోగ్య సిబ్బందిని సంప్రదించడం లాంటివి చేయాలన్నారు. ప్రభుత్వపరంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రతి ఇంటింటిని సందర్శించి జ్వరతో బాధపడే వ్యాధిగ్రస్తుల్ని గుర్తించి వారికి వెంటనే చికిత్స అందించడం, డెంగ్యూ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తెలియజేయడం, నిరంతరం అవగాహన కలిగించడం, రక్తపూతల సేకరణ, సమయానికి చికిత్స సౌకర్యాలు అందుబాటులో ఉంచడం లాంటివి జిల్లాలో విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు డెంగ్యూ వ్యాధి ఈడిస్ ఈజిప్షన్ టైగర్ దోమ కాటు వల్ల వ్యాపిస్తుందని , వ్యాధి లక్షణాలుగా తీవ్రమైన జ్వరము తలనొప్పి పంతులు విరేచనాలు కండరాలను నొప్పులు రక్త విరోచనాలు రక్తస్రావం కావడం ప్లేట్లెట్లు తగ్గిపోవడం, కనుపాప వెనుక భాగంలో నొప్పి, రక్తంతో కూడిన మలం, మూత్రం, చర్మంపై ఎర్రటి దద్దుర్లు లాంటి లక్షణాలు ఉంటాయని డెంగి ప్రధానంగా డెంగ్యూ ఫీవర్, డెంగీ హేమరేజ్ ఫేవర్, డెంగ్యూ షాక్ సింద్రోమ్ లాంటి మూడు ప్రధాన స్థాయిల్లో తీవ్రతను బట్టి ఉంటుందన్నారు. ఏ జ్వరంలో అయినా ప్లేట్లెట్స్ సంఖ్య తగ్గుతుందని కావున వ్యాధిగ్రస్తులు ఎవరు భయందోనాలకు గురి కావద్దని మన ఇంట్లో ఉన్నటువంటి ద్రవపదార్థాలను విస్తృతంగా తీసుకుంటూ కొబ్బరి నీళ్ళు మధ్యగా ద్రవరూపంలో ఆహారాన్ని తీసుకొని పారాసెటమాల్ వేసుకుంటూ విశ్రాంతి తీసుకోవడం ద్వారా దీని యొక్క తీవ్రతను తగ్గించవచ్చు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సామ్రాట్ యాదవ్ గారు మాట్లాడుతూ డెంగ్యూ సంబంధించినటువంటి వ్యాధి లక్షణాలు మరియు ప్రస్తుతము ఎలాంటి డెంగ్యూ వ్యాధి నియంత్రణ చర్యలు చేపడుతున్నదీ వివరించారు. అసిస్టెంట్ మలేరియా అధికారి షేక్ సలీం ,జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెచ్ ఇ ఓ శంకర్, ముక్త్యార్ హమ్మద్, పర్యవేక్షకు రాలు శ్యామల, స్వామి, శ్రీనివాస్, షాదుల్లా వెంకటేష్ అనిత, ఏ రాజు బేగం,వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అందుబాటులో జిలుగు విత్తనాలు

**రెంజల్ ప్రజా జ్యోతి మే 16 :** రెంజల్ మండలంలోని రైతన్ననికి వర్షాకాలం పంటకు వేసుకునేందుకై జిలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ఆయన ప్రకారం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం 60% సబ్సిడీపై జలు విత్తనాలు రైతులకు సరఫరా చేయడానికి జరుగుతుందని దానికి కావలసిన రైతు విస్తీర్ణానికి సంబంధించిన పట్టా పాస్బుక్కును తీసుకొని సొసైటీలో ఇచ్చినట్లయితే 30 కేజీల బస్త ధర 2790 రూపాయలు కాగా సబ్సిడీ 60% పోగా రైతు చెల్లించవలసిన ధర 1116 రూపాయలకు బస్తను ఇవ్వటం జరుగుతుందన్నారు. మండలంలోని రెంజల్ సొసైటీలో 83 బస్తాలు జూపల్లి సొసైటీలో 83 బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతుల అవసరం మేరకు విత్తనాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు.

## బుద్దె రాజేశ్వర్ కుటుంబానికి పరామర్శ



**బోధన్ మే 16( ప్రజా జ్యోతి)**
సాలూర మండల కేంద్రానికి చెందిన బోధన్ ఎంపిపి బుద్దె సావిత్రి భర్త సీనియర్ నాయకుడు రాజేశ్వర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఈ రోజు గురువారం రెంజల్ మండలం లోని సాటాపూర్ గ్రామానికి చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అబ్బగోని లక్ష్మి నర్సయ్య గౌడ్ వారి నివాసానికి వెళ్లి రాజేశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజేశ్వర్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మి నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ రాజేశ్వర్ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకున్న మంచి నాయకుడన్నారు. తుదిశ్వాస వరకు ప్రజా సేవలో,గ్రామ అభివృద్ధికి పాటుపడ్డారని పేర్కొన్నారు. రాజేశ్వర్ మరణం ఆయన కుటుంబానికి కాక గ్రామానికి తీరని లోటని తెలిపారు. ఆయన వెంట సలీం బేగ్,ఫతేపూర్ మాజీ సర్పంచ్ అమీర్ ,కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఐదు రూపాయల భోజనం అభాగ్యుల ఆకలి తీరుస్తుంది

**బోధన్ మే 16 (ప్రజా జ్యోతి) :** బోధన్ పట్టణంలో ఎవరు కూడా ఆకలితో పస్తులు ఉండవద్దని ఉద్దేశంతో ప్రారంభించిన ఐదు రూపాయల భోజనం సంవత్సరం పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని ట్రస్ట్ వ్యవస్థాపకుడు తూము శరత్ రెడ్డి అన్నారు.



తూము శరత్ రెడ్డి తన అమ్మ గారైన తూము శివమ్మ పేరుపై ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఐదు రూపాయలకు భోజనం బోధన్ కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు ఈ ఐదు రూపాయల భోజనం ఎంతోమంది అభాగ్యుల ఆకలి తీరుస్తుంది. ప్రతినిత్యం సుమారు 200 మందికి పైగా ఇక్కడ భోజనం చేస్తూ వారి ఆకలి తీర్చుకుంటున్నారు ఐదు రూపాయలకు టీకూడారాని ఈ రోజుల్లో కేవలం ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం పెడుతూ ఎంతోమంది ఆకలి బాధలను తీరుస్తున్నారు అనేక ప్రైవేటు ఆసుపత్రిలో ఉన్న ప్రాంతంలో ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయడంతో ఆసుపత్రికి వచ్చి అనేక మంది రోగుల ఆకలి తీరుస్తున్నారు ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం పెడుతున్నారని చాలా ఆనందంగా ఉందని ఆకలి తీర్చుకున్న వారు చెబుతున్నారు ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తూము శరత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు సంవత్సరకాలం పాటు తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ విధంగానే ముందు ముందు అనేక సేవ కార్యక్రమాలు చేస్తామని అన్నారు

## జాతీయ డెంగ్యూ దినోత్సవ వేడుకలు

**సిరికొండ, మే 16 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గురువారం మండల వైద్య అధికారి డాక్టర్ అరవింద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా జాతీయ డెంగ్యూ దినోత్సవ వేడుకలలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి ముందర మురుగు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, ఇంటిలోపల నీటి కుళాయిల వద్ద గుంతలు తవ్వకుండ చూసుకోవాలని,లేని పక్షంలో దోమలు తయారు అవుతాయని,దోమలు అధికం అవ్వడంతో ఇండ్లలో కుట్టి కొత్త రోగాల బారిన పడతామని,తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రమేష్,సిహెచ్ఓ అనంత రావు,ప్రకాష్,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

